మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 219 | శనివారం | 14 - 02 - 2026 | పేజీలు: 8 | వెల: 4

## థాంక్యూ సీఎం..




3లో..



## పాలక మండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో
# అపచారాలు జరగవు

- తిరుమల ఘటనలపై గత ప్రభుత్వంపై విమర్శలు
- శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గం ప్రారంభం
- 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతులు
- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

2 లో..

మన గళం, అమరావతి : పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో ఎన్నో అపచారాలు చోటుచేసుకున్నాయని, నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరించి ఉంటే ఆ పరిస్థితులు వచ్చేవి కాదని విమర్శించారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయంతో



నిర్మించిన ఈ సిమెంటు రహదారి ద్వారా భక్తులకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్



## ఇరాన్‌పై అమెరికా
# సైనిక ఒత్తిడి..

- మధ్యప్రాచ్యానికి జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ తరలింపు
- కరేబియన్ నుంచి పర్షియన్ గల్ఫ్ వైపు ప్రయాణం
- అణు చర్చలు విఫలమైతే చర్యల హెచ్చరిక
- పశ్చిమాసియాలో రెండు విమాన వాహక నౌకలు

మన గళం డెస్క్ : అమెరికాఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమాన వాహక నౌకగా గుర్తింపు పొందిన యూఎస్‌ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ను కరేబియన్ సముద్రం నుంచి మధ్యప్రాచ్యం వైపు తరలిస్తోంది. ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని పెంచడమే లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు అంతర్జాతీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై

2 లో..

## పరిహారంపై ప్రశ్నించిన
# తల్లి విజయలక్ష్మి



- సియాటెల్‌లో జరిగిన ప్రమాదంపై అంతర్జాతీయ చర్చ
- పోలీసు అధికారిపై విమర్శలు, న్యాయం కోసం కుటుంబ పోరాటం

మన గళం, న్యూఢిల్లీ : అమెరికాలో పోలీసు అధికారి నిర్లక్ష్యం కారణంగా మరణించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జాహ్నవి కందుల కుటుంబానికి రూ.262 కోట్ల పరిహారం ప్రకటించిన నేపథ్యంలో ఆమె తల్లి విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డబ్బుతో మేమేం చేసుకోవాలని ప్రశ్నిస్తూ, తన కుమార్తె ప్రాణానికి న్యాయం జరగాలనే ఆవశ్యకతను ఆమె ప్రస్తావించారు. యాక్సిడెంట్‌కు కారణమైన అధికారికి శిక్ష పడదని, జాహ్నవి మరణాన్ని ఎగతాళి చేసిన మరో అధికారి సంగతేంటని ఆమె మీడియా ముందు ప్రశ్నించారు.

2 లో..

## మహిళలను అవమానించే
# వ్యాఖ్యలు సరికాదు



- అంబటి వ్యాఖ్యలపై తీవ్ర ఆక్షేపణ
- ఆరోపణలకు ఆధారాలు ఇవ్వాలని సవాల్
- రెచ్చగొట్టే వ్యాఖ్యలకు సమాధానం ఏమిటని ప్రశ్న
- హోంమంత్రి వంగలపూడి అనిత

2 లో..

# విశాఖలో అంతర్జాతీయ నౌకాదళ మహోత్సవం

2 లో..




- ఐఎఫ్ఆర్‌మిలాన్ కార్యక్రమాలకు విదేశీ యుద్ధ నౌకలు చేరిక
- మాల్దీవులు, సెషెల్స్, వియత్నాం నౌకాదళాల భాగస్వామ్యం
- తూర్పు తీరంలో సముద్ర దౌత్యానికి విశాఖ వేదిక

## హజారీబాగ్‌లో ఏనుగుల
# బీభత్సం

- అర్ధరాత్రి గ్రామంలోకి దూసుకొచ్చిన ఏనుగుల గుంపు
- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలి

మన గళం డెస్క్ : ఝార్ఖండ్ రాష్ట్రంలోని హజారీబాగ్ జిల్లాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. చుర్చు బ్లాక్ పరిధిలోని గొండ్వార్ గ్రామంలో ఐదు ఏనుగుల గుంపు బీభత్సం సృష్టించింది. ఈ



దాడిలో ఐదుగురు గ్రామస్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉండటం మరింత విషాదాన్ని మిగిల్చింది. అర్ధరాత్రి 1 నుంచి 2 గంటల మధ్య అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏనుగుల గుంపు ఆహారం కోసం గ్రామంలోకి

2 లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలే లక్ష్యం: నారా లోకేశ్

- స్టార్ రేటింగ్‌తో పాఠశాలల సమీక్ష
- రూ.7,500 కోట్ల అవసరం గుర్తింపు
- నాడు-నేడు బకాయిలుగా రూ.500 కోట్లు చెల్లింపు

అమరావతి, ఫిబ్రవరి 13,మన గళం: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమని విద్య, సమాచార సాంకేతిక శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ 2020 నుంచి 2026 వరకు ఆర్థిక సంవత్సరాల వారీగా మనబడి నాడు-నేడు, మనబడి-మన భవిష్యత్ పథకాల కింద ఖర్చు చేసిన నిధుల వివరాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో

2 లో..



## ఇరాన్‌పై అమెరికా సైనిక ఒత్తిడి..



చర్చలు విఫలమైతే సైనిక చర్యలకు వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ప్రస్తుతం ఒమన్ వేదికగా ఇరు దేశాల మధ్య పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చలు ఫలితం ఇవ్వకపోతే దాడులకు దిగేందుకు సిద్ధమనే సంకేతాలను అమెరికా ఇస్తోందని నిపుణులు భావిస్తున్నారు. పశ్చిమాసియాలో ఇప్పటికే యూఎస్‌ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక సమూహం మోహరించి ఉంది. ఇప్పుడు జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ కూడా చేరనుండటంతో ఆ ప్రాంతంలో అమెరికాకు చెందిన రెండు శక్తివంతమైన నౌకలు అందుబాటులో ఉంటాయి. ఈ నౌకతో పాటు ఆధునిక విధ్వంసక నౌకలు కూడా మధ్యప్రాచ్యం వైపు ప్రయాణిస్తున్నాయి. గతంలో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు వ్యతిరేకంగా చేపట్టిన చర్యల్లో కూడా ఈ నౌక నుంచి యుద్ధ విమానాలు పాల్గొన్నట్లు నివేదికలు ఉన్నాయి. తాజా తరలింపు పశ్చిమాసియాలో కొత్త ఆందోళనలకు దారితీస్తోంది. ఇరాన్‌అమెరికా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే పరిస్థితి తీవ్రమయ్యే ప్రమాదం ఉందని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## పరిహారంపై ప్రశ్నించిన తల్లి విజయలక్ష్మి

ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన జాహ్నవి అమెరికాలోని సియాటెల్లో చదువుకుంటుండగా 2021 జనవరి 23న రాత్రి రోడ్డు దాటుతుండగా పోలీసు పెట్రోలింగ్ వాహనం ఢీకొట్టింది. నిర్ణయించిన వేగం కంటే మూడింతలు ఎక్కువగా, సుమారు 119 కిలోమీటర్ల వేగంతో వాహనాన్ని నడిపిన కెవిన్ డేవ్ అనే పోలీసు అధికారి ఆమెను ఢీకొట్టడంతో జాహ్నవి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదం సమయంలో జరిగిన సంభాషణలు బాడీ కెమెరాలో రికార్డై బయటకు రావడంతో వివాదం మరింత ముదిరింది. జాహ్నవి మరణాన్ని ఎగతాళి చేస్తూ ఆమె ప్రాణానికి విలువ లేదని వ్యాఖ్యానించిన పోలీసు అధికారిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. భారత్‌తో పాటు అమెరికా సహా అనేక దేశాల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కోర్టు విచారణ అనంతరం సియాటెల్ సిటీ ప్రభుత్వం కుటుంబానికి భారీ పరిహారం ప్రకటించింది. పరిహారం ప్రకటన సందర్భంగా సిటీ అటార్నీ ఎరికా ఇవాన్స్ జాహ్నవి మరణం బాధాకరమని, ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, జాహ్నవి తండ్రి శ్రీకాంత్ పరిహారం ప్రకటనకు రెండు రోజుల ముందే గుండెపోటుతో మృతి చెందడం కుటుంబానికి మరింత దురదృష్టాన్ని మిగిల్చింది. కూతురు మరణంతో తీవ్ర మనోవేదనకు గురైన ఆయన ఇటీవలే విధుల్లో చేరి విధులకు హాజరుకావడానికి వెళ్తుండగా కన్నుమూశారు. ఇప్పుడు పరిహారం ప్రకటించినప్పటికీ, తమకు కావలసింది న్యాయమని, కుమార్తె ప్రాణానికి విలువ చెల్లించాల్సిన వారు బాధ్యత వహించాలనే డిమాండ్ కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు.

## హజారీబాగ్‌లో ఏనుగుల బీభత్సం

ప్రవేశించింది. భుయాన్ వర్గానికి చెందిన ఓ ఇంటిలో ధాన్యం నిల్వలు ఉండటంతో ఆ ఇంటిని లక్ష్యంగా చేసుకున్నాయి. ఏనుగుల అలికిడికి నిద్రలేచిన కుటుంబ సభ్యులు భయంతో బయటకు పరుగులు తీశారు. ఇంటి బయట ఉన్న ఏనుగులు వారిపై దాడి చేసి తొక్కేయడంతో నలుగురు కుటుంబ సభ్యులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలో మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని షేక్ భిఖారీ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది. స్థానికులు రాత్రి వేళ ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. తూర్పు అటవీ విభాగం అధికారి వికాస్ కుమార్ ఉజ్వల్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బొకారోరామ్‌ఘర్ సరిహద్దుల మీదుగా ఈ ఏనుగుల గుంపు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. హజారీబాగ్ వైపు వస్తాయని ఊహించలేదని, అంగో గ్రామానికి సమీపంలోని గొండ్వార్‌లో ఆహారం కోసం ఇళ్లపై దాడి చేసినట్లు వెల్లడించారు. అటవీశాఖ బృందాలు ఏనుగులను తిరిగి అడవిలోకి తరలించే చర్యలు చేపట్టాయి.



## పాలక మండళ్లు బాధ్యతగా ఉంటే
# ఆలయాల్లో అపచారాలు జరగవు



తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఆలయాలు మన నాగరికత, సంస్కృతి, వారసత్వానికి చిహ్నాలని పేర్కొన్నారు. అరుణాచలం తరహాలో శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకుందని, త్వరలో క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని వెల్లడించారు. ప్రతి పౌర్ణమికీ కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన ట్రస్ట్ బోర్డుకు సూచించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో సుమారు 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి, ఏలూరు జిల్లా ఐ.ఎస్. జగన్నాథపురం వంటి క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. చిన్న ఆలయాలకు కూడా రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# మహిళలను అవమానించే వ్యాఖ్యలు సరికాదు

మన గళం, అమరావతి : మహిళలను అవమానించేలా మాట్లాడిన నేతలు సమాజానికి తప్పు సందేశం ఇస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఇటీవలి వ్యాఖ్యలపై స్పందిస్తూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. గౌరవమైన సభల్లో అలాంటి నేతల కోసం మాట్లాడడం అవసరమా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు తల్లి గురించి మాట్లాడారని ఆరోపణలు చేస్తున్నారని, అయితే అందుకు ఆధారాలు ఉంటే వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రాజకీయాలు సమాజానికి మేలు చేయవని అనిత పేర్కొన్నారు. అంబటి వ్యాఖ్యలకు వైసీపీ నేతలు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం అవసరమని, మహిళలను అవమానించే విధంగా మాట్లాడడం అంగీకారయోగ్యం కాదని ఆమె స్పష్టం చేశారు.

# విశాఖలో అంతర్జాతీయ నౌకాదళ మహోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 13,మన గళం :ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం అంతర్జాతీయ సముద్ర వేదికగా మారింది. ఐఎఫ్ఆర్ 2026, మిలాన్ 2026 కార్యక్రమాల సందర్భంగా మాల్దీవులు, సెషెల్స్, వియత్నాం దేశాలకు చెందిన యుద్ధ నౌకలు నౌకాదళ డాక్‌యార్డ్‌కు చేరుకున్నాయి. మొత్తం 90 నౌకలు, అందులో 19 విదేశీ యుద్ధ నౌకలు ఈ మహా సమారోహంలో పాల్గొననున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా నౌకాదళ శక్తి ప్రదర్శనతో పాటు సముద్ర దౌత్యానికి కూడా విశాఖ వేదికగా నిలుస్తోంది. భారత తూర్పు తీరంలో ప్రపంచ దేశాల నౌకాదళాలను ఆతిథ్యం ఇస్తూ విశాఖపట్నం మరోసారి తన ప్రతిష్ఠను చాటుకుంటోంది. భారత నౌకాదళం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. సముద్ర భద్రత, వ్యూహాత్మక సహకారం, అంతర్జాతీయ స్నేహ సంబంధాల బలోపేతానికి ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తోంది. విదేశీ నౌకాదళాలతో పరస్పర అవగాహన, సంయుక్త విన్యాసాలు, అనుభవాల పంచుకోలు జరుగనున్నాయి.

విశాఖలో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ నౌకాదళ మహోత్సవం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా మారింది. సముద్ర దౌత్యంలో భారత్ స్థాయిని మరింత బలపరచే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలే లక్ష్యం: నారా లోకేశ్



మౌలిక వసతుల కోసం సుమారు రూ.7,500 కోట్ల అవసరం ఉందని అధికారులు తెలియజేశారని మంత్రి చెప్పారు. ప్రతి పాఠశాలకు 18 అంశాల ఆధారంగా స్టార్ రేటింగ్ ఇవ్వాలని తాను సూచించానని తెలిపారు. దాదాపు 40 శాతం పాఠశాలలు 2 స్టార్ కంటే తక్కువ రేటింగ్‌లో ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. లీక్ ప్రూఫ్ భవనాలు, బెంచీలు, పెయింటింగ్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలపై ముందుగా దృష్టి సారిస్తున్నామని వివరించారు. జీవో 117కు ప్రత్యామ్నాయంగా మోడల్ ప్రాథమిక పాఠశాలల కింద తరగతికో ఉపాధ్యాయుడు విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో కేవలం 3 శాతం పాఠశాలల్లోనే ఈ విధానం ఉండగా, ప్రస్తుతం 33 శాతానికి పెంచినట్లు చెప్పారు. కొన్ని పాఠశాలల్లో తరగతి గదుల అవసరం ఉన్న నేపథ్యంలో సమగ్ర సమీక్ష చేపడుతున్నామని పేర్కొన్నారు. గతంలో నాడు-నేడు కింద అభివృద్ధి చేసిన 233 పాఠశాలలు మూసివేయబడ్డాయని, నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని అన్నారు.

కూటమి ప్రభుత్వం నాడు-నేడు కింద పెండింగ్‌గా ఉన్న రూ.500 కోట్ల బిల్లులు చెల్లించినట్లు తెలిపారు. వైసీపీ హయాంలో చిత్తశుద్ధి ఉంటే బిల్లులు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. అభ్యాస ఫలితాల పరంగా 2019 నుంచి 2024 వరకు వెనుకబడ్డామని, మూడో తరగతి 84.3 శాతం, ఐదో తరగతి 62.5 శాతం, ఎనిమిదో తరగతి 47 శాతం విద్యార్థులు రెండో తరగతి పాఠ్యపుస్తకాలు చదవలేకపోయినట్లు గణాంకాలు సూచిస్తున్నాయని వెల్లడించారు. అందుకే హామీతో కూడిన ప్రాథమిక అక్షరాస్యతపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడే స్థాయికి తీసుకువస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## వైసీపీ డ్రామా కంపెనీలా వ్యవహరిస్తోంది: జనసేన ఎమ్మెల్యేల విమర్శ

అమరావతి, ఫిబ్రవరి 13 ,మన గళం: వైసీపీ ఒక పెద్ద డ్రామా కంపెనీలా వ్యవహరిస్తోందని జనసేన శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన వారు, బాబాయ్ హత్య కేసు నుంచి ఇప్పటి కల్తీ నెయ్యి వ్యవహారం వరకు వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగినట్లు సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం నిర్ధారించినప్పటికీ, వైసీపీ నేతలు రోడ్డెక్కి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. ఒకవైపు సుబ్బారెడ్డి కల్తీ జరిగినట్లు ఒప్పుకున్నా, మరోవైపు తప్పును బుకాయించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, ఉద్యోగాలు, ఉపాధి, పోలవరం నిర్మాణం, రాజధాని అమరావతి పనులపై వైసీపీ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖలో మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా సాగుతోందని, సాస్కీ నిధుల కింద రూ.2123 కోట్లు కేటాయించి రహదారులు అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. జల్ జీవన్ మిషన్‌కు మళ్లీ ఊపునిచ్చామని, రైతులకు 24 గంటల్లోనే ధాన్యం చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. సామాజిక పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచినట్లు, యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని తెలిపారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రజలు నిలదీయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు గెలిపించింది సమస్యలు పరిష్కరించేందుకు కాదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన శాసనసభను వదిలి రోడ్లపై రాజకీయాలు చేయడం సరైంది కాదని జనసేన ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# రూ.70 వేల విలువైన సౌండ్ సిస్టంను ఉచితంగా అందజేసిన మాకం శేషావలి

**బేతనియ మినిస్ట్రీస్‌కు రూ.70 వేల విలువైన సౌండ్ సిస్టంను ఉచితంగా అందజేసిన ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ అధినేత : మాకం శేషావలి**





మన గళండోన్ : పట్టణంలో ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ అధినేత మాకం శేషావలి, సమాజ సేవా దృక్పథంతో బేతనియ మినిస్ట్రీస్ అధినేత ఆదాం కి సుమారు రూ.70 వేల విలువ చేసే ఆధునిక సౌండ్ సిస్టంను ఉచితంగా అందజేశారు. మతపరమైన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సభలు మరియు సువార్త ప్రచార కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సౌండ్ సిస్టం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. సమాజానికి ఆధ్యాత్మిక సందేశాలను విస్తృతంగా చేరవేయాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు. సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బైబిల్ మిషన్ బిషప్ బందెల రాజు (సూ.నా.) ప్రవీణ్ డిజిటల్ షాప్‌లో ప్రార్థనలు నిర్వహించి సౌండ్ సిస్టంను ప్రార్థనల మధ్య ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని, దాతృత్వం ద్వారా దేవుని సేవ చేయడం గొప్ప విషయమని అన్నారు. బేతనియ మినిస్ట్రీస్ అధినేత ఆదాం మాట్లాడుతూ, తమ మినిస్ట్రీస్ కార్యక్రమాలకు ఇది ఎంతో ఉపయోగకరమని, ఈ సహాయానికి ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ అధినేత మాకం శేషావలి కి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు శ్యాంసన్, డేవిడ్, రాజ్ కుమార్, జాన్సన్ బాబు, సొలోమోన్, ఇస్సాకు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# థాంక్యూ సీఎం..




మన గళం అవుకు : ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి మరియు పైలెట్ లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతం కు అదనంగా ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడం తో బాటు,5సం“,10సం“ సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించారు.

108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అయిన ఈ.యం.టి మరియు పైలెట్లు అందరూ హర్షిస్తున్నారు.ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడం తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎ-138 జxఖ అనుబంధం)ఉద్యోగ సంఘం ద్వారా థాంక్యూ సీఎం సార్ మరియు థాంక్యూ భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పాంప్లేట్ లను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియపరుస్తున్నాము.ఈ సందర్భంగా మేము చేస్తున్న విధినిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామనీ తెలిపారు.

# శ్రీశైలంలో పాగాలంకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ





మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో శివరాత్రి రోజు నిర్వహించబడనున్న పాగాలంకరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాన్ కూడా ఈ పరిశీలనలో పాల్గొన్నారు. పాగా అలంకరణ దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లను, భక్తుల రాకపోకల మార్గాలను, భద్రతా చర్యలను కలెక్టర్ మరియు ఎస్పీ సమగ్రంగా తనిఖీ చేశారు. దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సక్రమమైన మార్గదర్శకాలు, తాగునీటి సౌకర్యం, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రత్యేకంగా పాగాలంకరణ సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా బందోబస్తు తదితర అంశాలపై పోలీసు శాఖతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. భక్తుల ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందిని నియమించి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. భక్తులు సంయమనం పాటిస్తూ అధికారుల సూచనలు అనుసరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, రెవెన్యూ, పోలీసు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నజీర్ అహ్మద్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

**దేశాయి నెట్వర్క్ అధినేత బిజెపి నాయకులు జిల్లా కోఆర్డినేటర్ గుర్రాజరావు దేశాయ్**



నందవరం మండలం మనగళం న్యూస్ ఫిబ్రవరి 13తేదీ : నందవరం మండల కేంద్రమైన దేశాయ్ నెట్వర్క్ అధినేత బిజెపి నాయకులు జిల్లా కోఆర్డినేటర్ గుర్రాజరావు దేశాయ్ స్థానిక నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో కోతల బావి ఆంజనేయస్వామి దేవాలయం స్థలం అన్యాక్రాంతం కావడం వలన అందరికీ తెలిసిన విషయమే అయితే, నిన్నటి రోజున ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ వివాదాస్పదమైన మాటలు సరికాదు. ఆయన మాటలలో వివాదాస్పదమైన మాటలు గొడవలకు దారి తీసే విధంగా ఒక ప్రజా ప్రతినిధి ఇలాంటి మాటలు మాట్లాడడం సరైనవి కావు అని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ ఎందుకు మాట్లాడడం లేదని ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారో తెలియాలి, కోనేరు నాగేంద్రప్రసాద్ ఎక్కడ మతాల గురించి కానీ కులాల గురించి గానీ మాట్లాడిన విషయము ఎక్కడ లేదని అన్నారు. దేవాలయాల భూములు ఎక్కడ అన్యాక్రాంతం కాకుండా ఉండాలని ఆయన మాట్లాడడం జరిగింది. మరి దేనికి ఇంతలా వైస్ చైర్మన్ ఎందుకు మాట్లాడుతున్నట్టు వైస్ చైర్మన్ ఒకటే ప్రశ్న అడుగుతున్నా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు అన్ని కులాలు అన్ని మతాలవారు ప్రశాంతంగా సహజీవనముగా ఉన్నాము అది మీరు తెలుసుకొని మాట్లాడండి. ఈ రోజు కోతుల భావి ఆంజనేయస్వామి దేవాలయం 200 సంవత్సరాల పురాతనమైన దేవాలయం అప్పట్లో దేశాయ్ కుటుంబ సభ్యులు సర్వేనెంబర్ 321 /2, దాదాపుగా 208 చదరపు గజాలు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీనిపై విశ్వహిందూ పరిషత్తు వాళ్లు 2017 లోని అప్పుడు కలెక్టర్ కి డాక్యుమెంట్ రద్దు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. కానీ అప్పుడున్న మున్సిపల్ కమిషనర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఆ స్థలాన్ని కబ్జాదారులకు నెట్టేయాలని ప్రయత్నించారు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కమిషనర్ కీ ఒక్క మాట ఆ స్థలంలో ఉన్నటువంటి షాపులను తీయవలసిన కారణమేమిటి అతి ఉత్సాహంతో ఆ షాపులను తొలగించాలని ఆలోచన ఎందుకు వచ్చింది. మీరు రోడ్డు డెవలప్మెంట్ అంటున్నారు ఆ సర్వే నెంబర్ లో గ్రామకంఠం 321 /2 దాదాపుగా శివ సర్కిల్ నుండి కూరగాయల మార్కెట్ వరకు 74 ఎకరాల స్థలం వుంది రోడ్లు విస్తరణ చేసినప్పుడు 60,అడుగులు కానీ 100,అడుగులు కానీ విశాలంగా అభివృద్ధి చేయొచ్చు కదా ఆయన అన్నారు. కమిషనర్ అభివృద్ధి చేస్తామంటే ఏ కులాలు ఏ మతాలు ఎవ్వరు ఏటువంటి వారైనా మీకు అడ్డురారు. కానీ ఒక్క కోతల బావి ఆంజనేయస్వామి స్థలంలో రోడ్డు వెడల్పు చేస్తారా ఫినిషింగ్ వేసేటప్పుడు మీ అధికారి కూడా వచ్చారు ఆ అధికారిని అడిగాము ఆయన రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు.అక్కడ మున్సిపల్ కు సంబంధించిన స్థలం కాదు అక్కడ కోతల బావి ఆంజనేయస్వామి స్థలమని ఉంది మరి మీరు ఎలా చేస్తారు అని అడిగితే ఆయన దగ్గర సమాధానం లేదు కానీ మీరు అధికారులు మీరు ఏమైనా చేయొచ్చు మేము కూడా హిందువుల దేవాలయాలకు సంబంధించిన కబ్జాకురైనటువంటి స్థలాలు ఏ ఒక్కటి కూడా వదలము అని ఆయన తెలియజేశారు. మా కూటమి ముఖ్యమంత్రి సాక్షిగా మా హిందువులు ఏమైనా అనుకుంటే సాధించి తీరుతాం అని అన్నారు. హిందువుల ఇండ్లని ముట్టడిస్తాం అంటే ఏ ఒక్క హిందువు ఊరుకోరు ఎవరైనా సరే ఎక్కడైనా సరే హిందువులను తక్కువ చేసి మాట్లాడితే మా కూటమి ముఖ్యమంత్రి సాక్షిగా వారి తాట తీస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బి ఎల్.నారాయణ, మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,మండల సీనియర్ నాయకులు హాలహర్వి భీమన్న,మిట్ట సోమపురం రామలింగప్ప,బిజెపి నందవరం నాయకులు కల్లెలు శివ,మెకానిక్ శీను,దానెల్,రజక సంఘం నాయకులు హనుమన్న పాల్గొన్నారు.

# ఉచిత క్యూలైన్ ద్వారా వచ్చే భక్తులకు సమగ్ర సదుపాయాలు





**- భక్తులతో కలిసి క్యూలైన్‌లో నిలబడి, సహపంక్తిగా భోజనం చేసిన జిల్లా కలెక్టర్**




మనగళం శ్రీశైలం : శ్రీశైలం క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉచిత క్యూలైన్ ద్వారా వచ్చే భక్తులకు అన్ని విధాలా సమగ్ర సదుపాయాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం సాధారణ భక్తులతో కలిసి ఉచిత క్యూలైన్‌లో ప్రయాణించిన జిల్లా కలెక్టర్, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం లో స్వామి, అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. క్యూలైన్‌లో భక్తులతో మమేకమై వారి అభిప్రాయాలు, సూచనలు స్వయంగా తెలుసుకున్నారు. దర్శన సమయం, క్యూలైన్ నిర్వహణ, తాగునీరు, వైద్య సదుపాయాలు, విశ్రాంతి ఏర్పాట్లపై భక్తులను అడిగి వివరాలు సేకరించారు. దర్శనానంతరం స్వామివారి ఉచిత లడ్డు ప్రసాదాన్ని భక్తులకు స్వయంగా పంపిణీ చేశారు. లడ్డు కౌంటర్ల వద్ద టోకెన్ విధానం, క్రమబద్ధమైన సరఫరా ప్రక్రియ, నిల్వలు, భక్తుల రద్దీ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించారు. ప్రసాద పంపిణీ వేగవంతంగా, పారదర్శకంగా జరుగుతున్నదీ నిర్ధారించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అదనపు సిబ్బంది నియామకం, మార్గదర్శక బోర్డులు వంటి ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా, క్యూలైన్ ద్వారా భక్తులతో కలిసి దేవస్థానం నిర్వహిస్తున్న అన్నదాన సత్రానికి వెళ్లిన కలెక్టర్, సహపంక్తిగా కూర్చొని భోజనం చేశారు. భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా, వడ్డింపు విధానం, కూర్చునే ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. భక్తులకు గౌరవప్రదంగా, వేగవంతంగా భోజనం అందేలా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల దృష్ట్యా రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పరిశుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు, తాగునీటి సరఫరా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన మార్పులు చేయాలని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టామని, ప్రతి విభాగం నిరంతరం పర్యవేక్షణలో ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు.....

- శివరాత్రి బందోబస్తుకు వచ్చిన అధికారులతో సమావేశం ఏర్పాటు...
- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా చర్యలు....
- మ్యాప్ ఆధారంగా బందోబస్తులో చేయవలసిన విధులపై సవివరంగా తెలియజేసిన జిల్లా ఎస్పీ....
- జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ గారు.





పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలుపుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించడం జరిగింది.

మనగళం శ్రీశైలం : నంద్యాల జిల్లాలోని మహా పుణ్యక్షేత్రం మరియు పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుచున్న నేపథ్యంలో ప్రజల (భక్తుల)భద్రత, రక్షణను దృష్టిలో ఉంచుకుని సుమారు 1782 మంది అధికారులు సిబ్బందిచే ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అడిషనల్ ఎస్పీ మరియు డిఎస్పీలతో నేడు శ్రీశైలం పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు బందోబస్తును 10 సెక్టార్లుగా విభజించడం జరిగిందని ప్రతి సెక్టార్ గురించిన వివరాలను మ్యాప్ లో చూపిస్తూ చేయవలసిన విధులపై సవివరంగా తెలియజేయడం జరిగింది.

అధికారులుసిబ్బంది వివరాలు : కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, కడప జిల్లాల నుండి సుమారు 1614 మంది సివిల్ పోలీస్ అధికారులు సిబ్బంది. 11,24,78,132,303,568,88, 386,30,1614 మందిని నియమించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ మరియు ఆర్మ్డు రిజర్వు సిబ్బంది 34 మంది సిబ్బందితోపాటు 3లు ఉన్నారు. స్పెషల్ పార్టీలు 03 అనగా సిబ్బంది 24 మంది సిబ్బందితో పాటు =ా× లు 03 మంది నియమించడం జరిగింది. బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి ముగింపు వరకు నిరంతరం కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుంది. సిబ్బంది మరియు అధికారులు భక్తులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి మార్గ నిర్దేశం చేయాలి. లడ్డు కౌంటర్ల వద్ద క్యూలైన్లో భక్తులు స్వామివారి ప్రసాదం స్వీకరించేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. వాహనాల రద్దీ పెరుగుతూ ఉండడం వలన ట్రాఫిక్ అధికారులు వారి సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా ఉంచకుండా

# అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం



మనగళం శ్రీశైలం : శ్రీ వి. నాగ శ్రీనివాసరెడ్డి, గుంటూరు వారు ఈ రోజు ( 13.02.2026) అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,01,102/–లను మరియు ప్రాణదాన ట్రస్ట్ పథకానికి రూ. 1,00,000/–లను అందజేశారు. ఈ మొత్తాన్ని గౌరవ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ఆలా అనిల్‌కుమారు, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ వేమిరెడ్డి కోటారెడ్డిగార్లకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

# సంత మార్కెట్ దుకాణాలకు అద్దెలు తగ్గించాలి



- దుకాణాలకు భద్రత కల్పించాలి.
- డిప్యూటీ ఎంపిడివో కు వ్యాపారుల విన్నతి.

(ఆలూరు మనగళం): ఆలూరు పట్టణం లోని సంత మార్కెట్ లో ఉన్న షాప్స్ కు అద్దె 40 శాతం తగ్గించి మరో రెండేళ్లు పొడిగించాలని కోరుతూ శుక్రవారం చిరు వ్యాపారులు డిప్యూటీ ఎంపిడివో అరుణ్ రషీద్ ను, పంచాయతీ కార్యదర్శి జిలాన్ ను కలసి విన్నతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ నవంబర్ 2024 లో షాప్స్ కు వేలం పాటలు నిర్వహించి 2025 జనవరి లో దుకాణాలు కేటాయించగా అక్కడ సరైన భద్రత లేకపోగా వ్యాపారాలు కూడా జరిగే ప్రాంతం కాకపోవడంతో అందులో చేరలేదన్నారు. దీంతో తాము చెల్లించిన డిపాజిట్ లు అద్దెకు జమచేశారన్నారు. గడువు ముగియడం తో అద్దెలు 40 శాతం తగ్గింపు చేసి బస్టాండ్ లో ఉన్న పళ్ళు, కూరగాయల వ్యాపారులను, చికెన్, మటన్ దుకాణాలను సంత మార్కెట్ లోకి తరలిస్తే వ్యాపారాలు జరిగే అవకాశాలు ఉన్నాయని కోరారు. ఉన్నత అధికార్ల దృష్టికి సమస్యను తీసుకెళ్లి అద్దె లో తగ్గింపు కోసం ప్రయత్నిస్తామని కార్యాదర్శి జిలానీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు భీమా, మీరా, మహేంద్ర, ఖాదర్, చిన్న, భాష, వైసిపి ఆర్టీఐ వింగ్ జిల్లా ఉపాధ్యక్షులు కొట్టాల రాజు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి ఉచిత లడ్డు ప్రసాదాన్ని పంచుతున్న నంద్యాల జిల్లా కలెక్టర్



మనగళం శ్రీశైలం : ఈ రోజు (13.02.2026) శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం లో స్వామివారు, అమ్మవార్ల దర్శనం అనంతరం భక్తులతో కలిసి క్యూలైన్లో వెళ్లి స్వామివారి ఉచిత లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు భక్తులతో పాటు క్యూలైన్లో నిలబడి లడ్డు ప్రసాద కౌంటర్ల వద్ద కొనుగోలు జరుగుతున్న విధానం, టోకెన్ వ్యవస్థ, సరఫరా ప్రక్రియలను పరిశీలించిన జిల్లా కలెక్టర్. అదే క్యూలైన్లో భక్తులతో కలిసి వెళ్లి భ్రమరాంబ మల్లికార్జున సమేత స్వామివారి అన్నదాన సత్రంలో సహపంక్తిగా కూర్చొని భోజనం చేస్తూ, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత, వడ్డింపు విధానాలపై భక్తులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్.

# శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి







(ఆలూరు మనగళం): శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మరియు సతీమణి బుసినే రామాంజినమ్మ తనయుడు యువనేత వైసీపీ రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ బుసినే చంద్రశేఖర్ దర్శసించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఉచిత క్యూలైన్ ద్వారా శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల దర్శనం చేసిన జిల్లా కలెక్టర్

– సుమారు 20 నిమిషాల్లో మల్లన్న దర్శనం పూర్తి – జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా







మనగళం శ్రీశైలం : ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీశైలం దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉచిత క్యూలైన్ ద్వారా సాధారణ భక్తులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యూలైన్లలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. ఉచిత దర్శన క్యూలైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, శానిటేషన్ సదుపాయాలు, వైద్య సేవలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లలో తాగునీటి సదుపాయం నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి కలుగుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకొని, అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రత్యేక దర్శనాల కంటే సాధారణ భక్తులకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన సమర్థవంతమైన ఏర్పాట్ల ఫలితంగా సుమారు 20 నిమిషాల్లోనే శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల దర్శనం పూర్తి చేయగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉచిత క్యూలైన్ ద్వారా భక్తులకు తక్షణ దర్శనం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. మహాశివరాత్రి వేళల్లో భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, భక్తులు సంయమనం పాటిస్తూ, శివనామ స్మరణతో, దేవాలయ నియమ నిబంధనలు అనుసరిస్తూ దర్శనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక


# సంపాదకీయం

## తక్షణ ఆనందాల కోసం దీర్ఘకాల విలువలకు దూరం

ఆధునిక ప్రపంచం మనిషికి ఎన్నో సౌకర్యాలు అందించింది. ఒక క్లిక్‌తో సమాచారం, క్షణాల్లో వినోదం, వెంటనే కొనుగోలు, త్వరిత ఫలితాలు ఇవన్నీ మన జీవన విధానాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ వేగం సౌకర్యాన్ని ఇచ్చినా, అదే వేగం మన ఆలోచనలను కూడా ప్రభావితం చేస్తోంది. ఎదురు చూడలేని తత్వం పెరుగుతోంది. తక్షణ సంతృప్తి పొందాలనే ఆతురత జీవితానికి కేంద్రంగా మారుతోంది. ఈ క్రమంలో మనం క్రమంగా కోల్పోతున్నది దీర్ఘకాల విలువలేనా అన్న ప్రశ్న ఆలోచనాత్మకంగా నిలుస్తోంది. ఒకప్పుడు విజయానికి ఓర్పు అవసరం. సంబంధాలకు సమయం అవసరం. లక్ష్యాలకు కష్టపడటం సహజం. ఇప్పుడు మాత్రం వెంటనే ఫలితం రావాలని ఆశించడం పెరిగింది. క్షణిక ఆనందం కోసం తీసుకునే నిర్ణయాలు, తాత్కాలిక సంతోషం కోసం చేసే రాజీలు శాశ్వత విలువలను దెబ్బతీస్తున్నాయి. మనసు కోరిన వెంటనే అందుబాటులోకి వచ్చే ప్రపంచం మనలో సహనాన్ని తగ్గిస్తోంది. ఈ సహనం కోల్పోతే, సంబంధాలు, లక్ష్యాలు, జీవితం అన్నీ అస్థిరంగా మారే ప్రమాదం ఉంది. సంబంధాల విషయంలో ఈ మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు కుటుంబం అనేది ఓర్పు, పరస్పర గౌరవం, అర్థం చేసుకోవడంపై నిలబడేది. ఇప్పుడు చిన్న అపార్థం కూడా పెద్ద దూరానికి దారి తీస్తోంది. క్షణిక కోపం, తక్షణ భావోద్వేగం ఆధారంగా తీసుకునే నిర్ణయాలు శాశ్వత అనుబంధాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. సంబంధాలు కష్టమైనవని భావించి, సులభ మార్గాన్ని ఎంచుకోవడం పెరుగుతోంది. ఇది కుటుంబ వ్యవస్థకు సవాలుగా మారుతోంది. ఆధునిక ప్రపంచం మనిషికి ఎన్నో సౌకర్యాలు అందించింది. ఒక క్లిక్‌తో సమాచారం, క్షణాల్లో వినోదం, వెంటనే కొనుగోలు, త్వరిత ఫలితాలు ఇవన్నీ మన జీవన విధానాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ వేగం సౌకర్యాన్ని ఇచ్చినా, అదే వేగం మన ఆలోచనలను కూడా ప్రభావితం చేస్తోంది. ఎదురు చూడలేని తత్వం పెరుగుతోంది. తక్షణ సంతృప్తి పొందాలనే ఆతురత జీవితానికి కేంద్రంగా మారుతోంది. ఈ క్రమంలో మనం క్రమంగా కోల్పోతున్నది దీర్ఘకాల విలువలేనా అన్న ప్రశ్న ఆలోచనాత్మకంగా నిలుస్తోంది. ఒకప్పుడు విజయానికి ఓర్పు అవసరం. సంబంధాలకు సమయం అవసరం. లక్ష్యాలకు కష్టపడటం సహజం. ఇప్పుడు మాత్రం వెంటనే ఫలితం రావాలని ఆశించడం పెరిగింది. క్షణిక ఆనందం కోసం తీసుకునే నిర్ణయాలు, తాత్కాలిక సంతోషం కోసం చేసే రాజీలు శాశ్వత విలువలను దెబ్బతీస్తున్నాయి. మనసు కోరిన వెంటనే అందుబాటులోకి వచ్చే ప్రపంచం మనలో సహనాన్ని తగ్గిస్తోంది. ఈ సహనం కోల్పోతే, సంబంధాలు, లక్ష్యాలు, జీవితం అన్నీ అస్థిరంగా మారే ప్రమాదం ఉంది. సంబంధాల విషయంలో ఈ మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు కుటుంబం అనేది ఓర్పు, పరస్పర గౌరవం, అర్థం చేసుకోవడంపై నిలబడేది. ఇప్పుడు చిన్న అపార్థం కూడా పెద్ద దూరానికి దారి తీస్తోంది. క్షణిక కోపం, తక్షణ భావోద్వేగం ఆధారంగా తీసుకునే నిర్ణయాలు శాశ్వత అనుబంధాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. సంబంధాలు కష్టమైనవని భావించి, సులభ మార్గాన్ని ఎంచుకోవడం పెరుగుతోంది. ఇది కుటుంబ వ్యవస్థకు సవాలుగా మారుతోంది. వినియోగ సంస్కృతి ఈ పరిస్థితిని మరింత బలపరుస్తోంది. అవసరానికి మించిన కొనుగోళ్లు, సామాజిక పోలికలు, ఇతరుల జీవితాలతో తులన మనలో అసంతృప్తిని పెంచుతున్నాయి. ఉన్నదాన్ని ఆస్వాదించకుండా, మరింత కావాలనే తాపత్రయం పెరుగుతోంది. ఈ తపన సంతృప్తిని తగ్గిస్తోంది. కృతజ్ఞత, మితవ్యయం, పరిమిత జీవన శైలి వంటి విలువలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఆనందం అనేది వస్తువులతో కొలవబడే స్థితికి చేరుకుంటోంది. పిల్లలు, యువత ఈ మార్పుల మధ్య పెరుగుతున్నారు. తక్షణ ఫలితాల ప్రపంచంలో వారు ఎదురు చూడడం నేర్చుకోవడం కష్టమవుతోంది. కష్టపడి సాధించడమే విజయం అన్న భావన కంటే, సులభంగా పొందడమే ఆనందమన్న భావన పెరుగుతోంది. దీర్ఘకాల లక్ష్యాలకు కట్టుబడి ఉండే సామర్థ్యం తగ్గిపోతే, భవిష్యత్తు సమాజం స్థిరత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ఓర్పు, క్రమశిక్షణ, కష్టానికి గౌరవం ఇవన్నీ చిన్నప్పటినుంచే నేర్పాల్సిన విలువలు. తక్షణ ఆనందం తప్పు కాదు. జీవితం సంతోషంగా ఉండాలి. కానీ ఆ ఆనందం కోసం శాశ్వత విలువలను త్యాగం చేయడం సమంజసం కాదు. ఓర్పు లేకపోతే ప్రేమ నిలబడదు. క్రమశిక్షణ లేకపోతే విజయం నిలబడదు. నిబద్ధత లేకపోతే సంబంధాలు నిలబడవు. దీర్ఘకాల దృష్టి లేకపోతే సమాజం దిశ కోల్పోతుంది. సమాజం ఈ సత్యాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చింది. వేగం అవసరం, కానీ దిశ కూడా అవసరం. ఆనందం కావాలి, కానీ విలువలతో కూడిన ఆనందం కావాలి. కుటుంబాల్లో సంభాషణలు పెరగాలి. పిల్లలకు ఎదురుచూడడం నేర్పాలి. తక్షణ సంతోషం కంటే శాశ్వత సంతృప్తి గొప్పదని తెలియజేయాలి. వ్యక్తిగత జీవితంలోనూ, సామాజిక జీవితంలోనూ సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉంది. మొత్తంగా తక్షణ ఆనందాల కోసం దీర్ఘకాల విలువలను కోల్పోవడం ఒక మౌన సంక్షోభంగా మారుతోంది. సౌకర్యం పెరిగింది, కానీ సహనం తగ్గింది. వస్తువులు పెరిగాయి, కానీ సంతృప్తి తగ్గింది. ఈ విరోధాభాసాన్ని సరిచేసుకోవడం సమాజానికి అత్యవసరం. ఆనందం తాత్కాలికం కావచ్చు, కానీ విలువలు శాశ్వతం. ఆ శాశ్వత విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగినప్పుడే జీవితం నిజమైన అర్థాన్ని పొందుతుంది.వినియోగ సంస్కృతి ఈ పరిస్థితిని మరింత బలపరుస్తోంది. అవసరానికి మించిన కొనుగోళ్లు, సామాజిక పోలికలు, ఇతరుల జీవితాలతో తులన మనలో అసంతృప్తిని పెంచుతున్నాయి. ఉన్నదాన్ని ఆస్వాదించకుండా, మరింత కావాలనే తాపత్రయం పెరుగుతోంది. ఈ తపన సంతృప్తిని తగ్గిస్తోంది. కృతజ్ఞత, మితవ్యయం, పరిమిత జీవన శైలి వంటి విలువలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఆనందం అనేది వస్తువులతో కొలవబడే స్థితికి చేరుకుంటోంది. పిల్లలు, యువత ఈ మార్పుల మధ్య పెరుగుతున్నారు. తక్షణ ఫలితాల ప్రపంచంలో వారు ఎదురు చూడడం నేర్చుకోవడం కష్టమవుతోంది. కష్టపడి సాధించడమే విజయం అన్న భావన కంటే, సులభంగా పొందడమే ఆనందమన్న భావన పెరుగుతోంది. దీర్ఘకాల లక్ష్యాలకు కట్టుబడి ఉండే సామర్థ్యం తగ్గిపోతే, భవిష్యత్తు సమాజం స్థిరత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ఓర్పు, క్రమశిక్షణ, కష్టానికి గౌరవం ఇవన్నీ చిన్నప్పటినుంచే నేర్పాల్సిన విలువలు. తక్షణ ఆనందం తప్పు కాదు. జీవితం సంతోషంగా ఉండాలి. పిల్లలకు ఎదురుచూడడం నేర్పాలి. తక్షణ సంతోషం కంటే శాశ్వత సంతృప్తి గొప్పదని తెలియజేయాలి. వ్యక్తిగత జీవితంలోనూ, సామాజిక జీవితంలోనూ సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉంది. మొత్తంగా తక్షణ ఆనందాల కోసం దీర్ఘకాల విలువలను కోల్పోవడం ఒక మౌన సంక్షోభంగా మారుతోంది. సౌకర్యం పెరిగింది, కానీ సహనం తగ్గింది. వస్తువులు పెరిగాయి, కానీ సంతృప్తి తగ్గింది. ఈ విరోధాభాసాన్ని సరిచేసుకోవడం సమాజానికి అత్యవసరం. ఆనందం తాత్కాలికం కావచ్చు, కానీ విలువలు శాశ్వతం. ఆ శాశ్వత విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగినప్పుడే జీవితం నిజమైన అర్థాన్ని పొందుతుంది.

# హోళగుంద మండల టీడీపీ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం

- ఆలూరు టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి.





(ఆలూరు మనగళం): మన నాయకురాలు, ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి నేతృత్వంలో జరిగిన హోళగుంద మండల టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నాయకులు కార్యకర్తల ఉత్సాహం మధ్య అట్టహాసంగా విజయవంతంగా ముగిసింది. సమావేశ విశేషాలు: టీడీపీ కార్యకర్తలు, నాయకులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి పసుపు జెండా రెపరెపలాడించారు. స్థానిక ఎన్నికలకు దిశా నిర్దేశం:రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై జ్యోతిమ్మ క్యాడర్‌కు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. కమిటీల బలోపేతం: గ్రామ మరియు మండల స్థాయి కమిటీల నియామకంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఐకమత్యంతో పని చేయాలని, పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణం, మీ వెంటే నేనుంటా నంటూ వైకుంఠం జ్యోతి ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ రామచంద్రుడు

మన గళం కోడుమూరు: కోడుమూరు మండలం అమ్మడగుంట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఎంఈఓ రామచంద్రుడు శుక్రవారం తనిఖీ చేశారు. అలాగే ఎంపీపీ ఎస్ ఎర్రబాడు పాఠశాల లో అకాడమిక్ ఇయర్ అఅంజూవష్ఠఅశీఅ లో భాగంగా ప్యానల్ టీచర్ల తో ఉదయం ప్రేయర్ కు హాజరయ్యారు. ఆయా తరగతుల ఉపాధ్యాయుల సబ్జెక్టు వైస్ గా తరగతుల్లో విద్యార్థుల అభ్యసన ప్రక్రియలను పరిశీలించారు. పాఠశాలలోని అన్ని రికార్డులను తనిఖీ చేశారు. వర్క్ బుక్ లను, మూల్యాంకనం బుక్సను ప్రోగ్రెస్ కార్డులను చూడడం జరిగింది. అలాగే అమడగుంట్లలోని ఎంపీపీ ఎస్ మెయిన్ మరియు స్పెషల్ పాఠశాలలను సందర్శించడం జరిగింది . 75 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా స్కై మౌంటెన్ స్ట్రీమ్ వారిగా విద్యార్థులను చదివించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులతో సమావేశమై ఫిబ్రవరి, మార్చి నెలలో జరిగే +ఖీూచీ 75 డేస్ జుచీణ ుజుూ కు విద్యార్థులను బాగా ప్రిపేర్ చేయించాలని స్ట్రీమ్ లెస్ పాఠశాలలుగా ఉంచాలని కోరారు. ్గాూ ఆమడగుంట్ల సందర్శించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి అనంతయ్య, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో 100 ఝఎం ఖష్ఠఅశీఅ జూశ్రీఝఅ లో భాగంగా ప్రిఫైనల్ ఫిజికల్ సైన్స్ జుఝఎ ను రాస్తున్న విధానమును పరిశీలించారు.







విద్యార్థులుచక్కగా పరీక్షలు రాస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ సందర్శనలో ఎశ్రీబర్వతీ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీమతి కె మాధురి, పాఠశాల హెడ్ మాస్టర్లు సుబ్బారాయుడు, జి మాధవి, రవి ప్రకాష్ రెడ్డి, జి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సమస్యలను పట్టించుకోని అధికారులు...

- సొంత నిధులతో పనులు ప్రారంభించిన రైతన్నలు..
- నందవరం టు హాలహర్వి రోడ్డు ముళ్ళు కంపలను తొలగిస్తున్న రైతులు...

నందవరం ఫిబ్రవరి 13 మనగళం న్యూస్ : నందవరం మండలంలోని నందవరం గ్రామానికి చెందిన రైతన్నలు నందవరం రోడ్డు టు హాలహర్వి వెళ్లే రహదారిని మూడు కిలోమీటర్ల దాకా రైతులు సొంత నిధులతో ముళ్ళు కంపులను తొలగించడం జరిగింది రైతులు మాట్లాడుతూ రాజకీయ నాయకులకు రైతులు కష్టాలను పట్టించుకోవడంలేదని వాళ్లు అవసరాలు కోసమే మాత్రమే మమ్మల్ని ఉపయోగించుకుంటున్నారని రైతులు తెలియజేశారు

సుమారుగా నాలుగు కిలోమీటర్ల దాకా నందవరం నుండి హాలహర్వి వెళ్లే రహదారిని ముళ్ళ కంపలను ఎవరూ పట్టించుకోవటం వలన ఎంతమంది రాజకీయ నాయకులు ఉన్నా కూడా రైతులు కష్టాలు ఎవరికీ పెట్టవు వాళ్ళు అవసరాల కోసమే మమ్మల్ని ఉపయోగించుకుంటున్నారని తెలియజేశారు ఇప్పటికైనా మా మీద దయవుంచి రోడ్డుకు ఉన్న ముళ్ళు కంపలను తొలగించి రోడ్డు మరమ్మతులు చేయించవలసినదిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో నందవరం గ్రామా రైతులు పాల్గొన్నారు.







# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

మనగళం శ్రీశైలం : మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజైన ఈ రోజు (13.02.2026) శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాలయందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోషకాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి.

పుష్పపల్లకీ సేవ : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు ( 13.02.2026) రాత్రి శ్రీ స్వామి అమ్మ వార్లకు పుష్పపల్లకీసేవ జరిపించబడుతుంది.ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ స్వామిఅమ్మవార్లఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో వేంచేపు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడతాయి. తదుపరి పుష్పపల్లకి మేళతాళాలతో శ్రీ స్వామిఅమ్మవార్లను తొడ్కొని వచ్చి వివిధపుష్పాలతో అలంకరించబడిన పుష్పపల్లకిలో ఊరేగింపు చేయడం జరుగుతుంది. ఈ విశేషసేవలో ఎర్రబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, పసుపు చేమంతి, కనకాంబరాలు, డచ్ రోస్, అశోక పత్రాల మాల, కాగడాలు, గ్లాడియేలస్, అస్పెర్ గ్రాస్, జబ్రా, కార్నేషన్, ఆర్కిడ్స్, నందివర్ధనం, గరుడవర్ధనం మొదలైన పలు రకాల పుష్పాలను వినియోగించడం జరుగుతోంది. కాగా పురాణాలలో శ్రీశైల మల్లికార్జునస్వామివారు పుష్పప్రియుడని చెప్పబడింది. ఈ కారణంగానే ఆయా కైంకర్యాలన్నీ శ్రీ స్వామివారికి పరిపూర్ణంగా అర్పింపజేయాలనే






భావనతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోనూ, దసరామహోత్సవాలలోనూ ఈ పుష్పపల్లకీ సేవ నిర్వహించడం జరుగుతోంది.

# భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు..



హైదరాబాద్ ఫిబ్రవరి 13 ,మన గళం : గత మూడు నాలుగు రోజులుగా స్థిరంగా కొనసాగిన బంగారం, వెండి ధరలు తాజాగా తగ్గుముఖం పట్టాయి. ధరలు ఒక్కసారిగా కిందకు రావడంతో కొనుగోలుదారులకు ఊరట లభించింది. బంగారం ధర గ్రాముకు రూ.2500కు పైగా తగ్గగా, వెండి ధర కిలోకు సుమారు రూ.15,000 వరకు తగ్గింది. ఈ రోజు ఉదయం పది గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,780గా నమోదైంది. నిన్నటి ధరతో పోల్చితే రూ.2,620 తగ్గింది. అదే విధంగా 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,42,800కు చేరుకుని రూ.2,400 మేర తగ్గుదల నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా బంగారం ధరలు తగ్గాయి. అక్కడ 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,930గా ఉండగా, 22 క్యారెట్ల పది గ్రాముల ధర రూ.1,42,950గా నమోదైంది. వెండి ధర కూడా గణనీయంగా పడిపోయింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.8 లక్షలుగా ఉంది. ఇదే ధర ఢిల్లీలోనూ కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో పాటు డిమాండ్ తగ్గుదల కారణంగా ధరల్లో ఈ తగ్గుదల కనిపించినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# వాహనదారులకు గుడ్‌న్యూస్.. 25 శాతం టోల్ ఫీజుల తగ్గింపు..!




న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 ,మన గళం : ఎక్స్‌ప్రెస్‌వేల్లో ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పాక్షికంగా మాత్రమే పూర్తైన జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలపై టోల్ రుసుములను తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సవరించిన నిబంధనలు ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి రానున్నాయి.

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రకటన ప్రకారం, జాతీయ రహదారి రుసుము నిబంధనలు2008కు సవరణలు చేయబడినట్లు వెల్లడించింది. ఇప్పటివరకు ఎక్స్‌ప్రెస్‌వే పూర్తిగా సిద్ధం కాకపోయినా, పూర్తైన భాగానికి 25 శాతం అధిక టోల్ వసూలు చేసేవారు. ఇప్పుడు ఆ విధానాన్ని మార్చారు.

కొత్త నిబంధన ఏమిటి?

ఒక జాతీయ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభం నుంచి ముగింపు వరకు పూర్తిగా పనిచేయకపోతే, పూర్తయిన భాగానికి మాత్రమే సాధారణ జాతీయ రహదారి రేటు ప్రకారం టోల్ వసూలు చేయనున్నారు. అంటే, ఎక్స్‌ప్రెస్‌వేకు వర్తించే 25 శాతం అదనపు రుసుము ఇకపై వసూలు చేయరు. ఇప్పటి వరకు పరిస్థితి ఎక్స్‌ప్రెస్‌వేలు వేగవంతమైన ప్రయాణానికి అనుకూలంగా ఉండటంతో సాధారణ రహదారుల కంటే 25 శాతం ఎక్కువ రుసుము విధించేవారు. అయితే నిర్మాణం పూర్తికాకముందే అధిక టోల్ వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాల్లో అసంపూర్ణ ప్రాజెక్టులపై కూడా పూర్తి టోల్ వసూలు చేస్తున్నట్లు ఆక్షేపణలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంది. నిర్మాణంలో ఉన్న ఎక్స్‌ప్రెస్‌వేలపై అధిక రుసుములు విధించకుండా, సాధారణ రేటు మాత్రమే వసూలు చేయాలని స్పష్టం చేసింది. ఈ మార్పుతో నగరాల మధ్య ప్రయాణించే వాహనదారులకు కొంతమేర ఆర్థిక ఉపశమనం లభించనుంది.

# ‘ఏఐ’ ప్రభావం : స్టాక్ మార్కెట్లలో భారీ పతనం




ముంబై ఫిబ్రవరి 13 ,మన గళం : దేశీయ ఈక్విటీ మార్కెట్లు వరుసగా రెండో రోజూ భారీ నష్టాలతో ముగిశాయి. శుక్రవారం జరిగిన లావాదేవీల్లో అమ్మకాల ఒత్తిడి తీవ్రంగా పెరగడంతో సూచీలు గణనీయంగా క్షీణించాయి. కృత్రిమ మేధస్సు ప్రభావంతో భారత ఔట్‌సోర్సింగ్ విధానంపై అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయనే భావన పెట్టుబడిదారుల మనోభావాలను దెబ్బతీసినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి.

లావాదేవీలు ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1,048 పాయింట్లు పడిపోయి 82,626 వద్ద స్థిరపడింది. అలాగే ఎన్ఎస్ఈ నిఫ్టీ 336 పాయింట్లు నష్టపోయి 25,471 వద్ద ముగిసింది. ప్రధాన సూచీలతో పాటు మధ్యస్థ, చిన్న స్థాయి షేర్లలోనూ అమ్మకాలు ఎక్కువగా నమోదయ్యాయి. నిఫ్టీ మధ్యస్థ సూచీ 1.71 శాతం, చిన్న స్థాయి సూచీ 1.79 శాతం మేర పడిపోయాయి. రంగాల వారీగా పరిశీలిస్తే దాదాపు అన్ని విభాగాలు నష్టాల్లోనే ముగిశాయి. ముఖ్యంగా లోహ రంగ షేర్లు అత్యధికంగా క్షీణించాయి. రియల్ ఎస్టేట్, సమాచార సాంకేతిక, వినియోగ వస్తు రంగాల్లోనూ భారీ అమ్మకాలు కనిపించాయి. నిఫ్టీ 50లోని ఎక్కువ భాగం షేర్లు నష్టాల్లో ముగియడం మార్కెట్ బలహీనతను స్పష్టంగా చూపించింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ స్వల్పంగా బలహీనపడి 90.61 వద్ద నమోదైంది. సాంకేతికంగా చూస్తే నిఫ్టీ కీలకమైన చలన సగటు స్థాయిల కంటే దిగువకు పడిపోయినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. స్వల్పకాలికంగా లాభాల స్వీకరణ కొనసాగుతున్నప్పటికీ, కీలక మద్దతు స్థాయిల వద్ద మార్కెట్ ప్రవర్తన ఆధారంగా తదుపరి దిశ నిర్ణయమయ్యే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# బ్యాంకింగ్ నిబంధనల్లో భారీ మార్పులు




ముంబై ఫిబ్రవరి 13,మన గళం : బ్యాంకింగ్ రంగంలో వినియోగదారుల హక్కులను పరిరక్షించే దిశగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. క్రెడిట్ కార్డులు, బీమా పాలసీల విక్రయ విధానాలపై కఠిన నిబంధనలు జారీ చేసింది. జూలై 1 నుంచి ఈ కొత్త మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయి.

సింగిల్ క్లిక్ విక్రయాలకు ముగింపు

బ్యాంకులు రుణాలు లేదా ఖాతాలు తెరవడం సందర్భంగా కస్టమర్లకు తెలియకుండా బీమా, క్రెడిట్ కార్డులను జతచేసే విధానంపై ఆర్బీఐ ఆంక్షలు విధించింది. ఇకపై కస్టమర్ల స్పష్టమైన, విడి ఆమోదం లేకుండా ఏ ఉత్పత్తినీ విక్రయించరాదు. ఒకే క్లిక్‌తో బహుళ సేవలను అంగీకరించే విధానాన్ని నిషేధించింది.

కస్టమర్ అనుమతి తప్పనిసరి

ఆన్‌లైన్‌లో ‘అంగీకరిస్తున్నాను’ అనే బటన్ నొక్కగానే అనేక సేవలు ఆటోమేటిక్‌గా అమలయ్యే పరిస్థితిని ఆర్బీఐ అనుచితంగా పేర్కొంది. ప్రతి ఉత్పత్తికి ప్రత్యేకంగా, స్పష్టంగా కస్టమర్ సమ్మతి తీసుకోవాలని ఆదేశించింది. ఉత్పత్తి వివరాలు పూర్తిగా తెలియజేయడం బ్యాంకుల బాధ్యతగా పేర్కొంది.

అవసరాలకు సరిపోతేనే విక్రయం : కస్టమర్ ఆర్థిక స్థితి, ఆదాయానికి అనుగుణంగా ఉత్పత్తులు ఉండాలనే నిబంధనను కూడా ఆర్బీఐ స్పష్టం చేసింది. పరిమిత ఆదాయం ఉన్నవారికి అధిక ప్రీమియం లేదా అధిక ఛార్జీల ఉత్పత్తులు విక్రయిస్తే అది తప్పుదారి పట్టించడం కింద పరిగణిస్తామని హెచ్చరించింది. ఉత్పత్తి బ్యాంక్‌దా లేక వేరే సంస్థదా అన్నది ముందుగానే తెలియజేయాలి.

డిజిటల్ మాయాజాలాలకు చెక్ : ‘డార్క్ ప్యాటర్న్స్’గా పిలువబడే డిజిటల్ వ్యూహాలను ఆర్బీఐ నిషేధించింది. ముందే టిక్ చేసిన సమ్మతి పెట్టెలు, “ఇవాళే చివరి అవకాశం” వంటి ఒత్తిడి సృష్టించే ప్రకటనలు ఇక అనుమతించబడవు. వినియోగదారులపై మానసిక ఒత్తిడి తెచ్చే విధానాలు పూర్తిగా ఆపాలని బ్యాంకులకు సూచించింది. ఈ కొత్త నిబంధనలతో బ్యాంకింగ్ రంగంలో పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారుల హక్కులు మరింత బలపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఆధార్ కార్డు ఉన్న ప్రతి మహిళకు ఉచిత స్కూటీ అంటూ వైరల్ : అసలు నిజం ఇదే



న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 ,మన గళం : ఆధార్ కార్డు ఉన్న ప్రతి మహిళకు ఉచితంగా స్కూటీ ఇవ్వనున్నట్లు చెబుతూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో పూర్తిగా తప్పుడు సమాచారమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు ఉచిత స్కూటర్లు అందిస్తున్నారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం అలాంటి పథకం ఏదీ అమలులో లేదని అధికారులు వెల్లడించారు.ఈ వీడియోపై పరిశీలన జరిపిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో నిజ నిర్ధారణ విభాగం, ఇది కృత్రిమ మేధస్సు సాంకేతికతతో తయారు చేసిన నకిలీ వీడియో అని వెల్లడించింది. వీడియోలో చేసిన ప్రకటనలకు ప్రభుత్వంతో ఎలాంటి సంబంధం లేదని, ప్రజలను తప్పుదారి పట్టించే ఉద్దేశంతో రూపొందించబడినదేనని పేర్కొంది. ఇటీవలి కాలంలో రాజకీయ నాయకుల స్వరాలు, ముఖాలను అనుకరిస్తూ నకిలీ వీడియోలు సృష్టించి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు పెరుగుతున్నాయని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి సందేశాలను నమ్మకముందు అధికారిక వనరుల ద్వారా నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై సరైన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్ ఎంఎష్ట్రవఎవ.స్త్రశీజ.ఱఅ ను మాత్రమే ఆధారంగా తీసుకోవాలని సూచించారు. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాల పేరుతో వచ్చే అనుమానాస్పద వీడియోలు, వార్తలు కనిపించినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. డిజిటల్ యుగంలో తప్పుడు వార్తలు వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఏ పథకం గురించి అయినా అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే నమ్మాలని, నిర్ధారణ లేని సమాచారాన్ని పంచుకోవడం నివారించాలని సూచిస్తున్నారు.

# ఆఫర్ మామూలుగా లేదుగా.. ఈ కారుపై రూ.3,85,000 తగ్గింపు.. భారీ డిస్కౌంట్!

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13,మన గళం :దేశీయ వాహన మార్కెట్లో విద్యుత్ కార్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కంపెనీలు వినియోగదారులను ఆకర్షించేందుకు భారీ తగ్గింపులు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే అనేక విద్యుత్ వాహనాలు మార్కెట్లో అందుబాటులో ఉండగా, కొత్త మోడళ్ల రాకతో పాత మోడళ్లపై లక్షల రూపాయల వరకు రాయితీలు అందిస్తున్నారు. కొన్ని కార్లపై ఏకంగా రూ.3 లక్షల 85 వేల వరకు తగ్గింపు లభిస్తోంది.

ఎంజీ జెడ్ఎస్ ఈవీపై భారీ తగ్గింపు ఎంజీ మోటార్ ఇండియా తయారు చేసిన ఎంజీ జెడ్ఎస్ ఈవీ మోడల్‌పై అత్యధికంగా తగ్గింపు లభిస్తోంది. 2025 మోడల్‌పై రూ.3.80 లక్షల వరకు, 2026 మోడల్‌పై రూ.3.30 లక్షల వరకు తగ్గింపుతో అందుబాటులో ఉంది. ఈ వాహనం ధర రూ.17.50 లక్షల నుంచి రూ.22.25 లక్షల మధ్య ఉంది. పూర్తి చార్జ్‌తో సుమారు 585 కిలోమీటర్ల వరకు ప్రయాణించగల సామర్థ్యం కలిగి ఉంది.

టాటా హారియర్ ఈవీ : టాటా మోటార్స్ నుంచి వచ్చిన టాటా హారియర్ ఈవీ 20252026 మోడళ్లపై రూ.1.50 లక్షల వరకు తగ్గింపు అందిస్తున్నారు. ఈ వాహనం ధర రూ.21.50 లక్షల నుంచి రూ.30.24 లక్షల వరకు ఉంది.

టాటా పంచ్ ఈవీ : టాటా పంచ్ ఈవీ 2025 మోడల్‌పై రూ.1.60 లక్షల వరకు, 2026 మోడల్‌పై రూ.90 వేల వరకు ప్రయోజనాలు లభిస్తున్నాయి. ధరలు రూ.10 లక్షల నుంచి రూ.14.45 లక్షల వరకు ఉన్నాయి. ఒక్కసారి చార్జ్ చేస్తే సుమారు 421 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు.

టాటా నెక్సాన్ ఈవీ : టాటా నెక్సాన్ ఈవీ 2025 మోడల్‌పై రూ.1.20 లక్షల వరకు తగ్గింపు లభిస్తుండగా, 2026 మోడల్‌పై రూ.30 వేల వరకు ప్రయోజనాలు ఉన్నాయి. ధరలు రూ.12.49 లక్షల నుంచి రూ.17.49 లక్షల వరకు ఉన్నాయి.

టాటా టియాగో ఈవీ : టాటా టియాగో ఈవీ 2025 మోడల్‌పై రూ.1.50 లక్షల వరకు తగ్గింపు, 2026 మోడల్‌పై రూ.60 వేల వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. ధరలు రూ.7.99 లక్షల నుంచి రూ.11.14 లక్షల వరకు ఉన్నాయి. పూర్తి చార్జ్‌తో సుమారు 315 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. విద్యుత్ వాహనం కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ప్రస్తుతం కంపెనీలు ప్రకటిస్తున్న ఈ తగ్గింపులు మంచి అవకాశంగా





మారాయి. అయితే ప్రాంతానుసారం రాయితీలు మారే అవకాశం ఉండటంతో కొనుగోలు ముందు సమీప విక్రయ కేంద్రంలో పూర్తి వివరాలు తెలుసుకోవడం మంచిది.

శనివారం
14 - 02 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## బాలీవుడ్ కోటలో సౌత్ జెండా..





ముంబై ఫిబ్రవరి 13 ,మనగళం: ఒకప్పుడు దక్షిణాది సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ హీరోయిన్లను తీసుకురావడానికి నిర్మాతలు ప్రయత్నించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పాన్ ఇండియా ట్రెండ్ ప్రభావంతో బాలీవుడ్లో దక్షిణాది హీరోయిన్ల హవా స్పష్టంగా కనిపిస్తోంది. వరుస భారీ చిత్రాల్లో ప్రధాన పాత్రలు దక్కించుకుంటూ సౌత్ హీరోయిన్లు అక్కడ కూడా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు.

ఇప్పటికే నయనతార, తమన్నా, సమంత, రష్మిక మందన్న వంటి స్టార్ హీరోయిన్లు హిందీ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించారు. ఇప్పుడు నూతన తరం హీరోయిన్లు కూడా అదే దారిలో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా సాయి పల్లవి, సారా అర్జున్, శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సే, కళ్యాణి ప్రియదర్శన్ లాంటి హీరోయిన్లు వరుస అవకాశాలతో బాలీవుడ్లో సందడి చేస్తున్నారు.ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ రణ్వీర్ సింగ్ నటిస్తున్న సినిమాల్లో సౌత్ హీరోయిన్ల ప్రాధాన్యం ఎక్కువగా కనిపిస్తోంది. భారీ బడ్జెట్ చిత్రాల్లో ప్రధాన పాత్రలకు దక్షిణాది నటీమణులను ఎంపిక చేయడం అక్కడి దర్శక నిర్మాతల నమ్మకాన్ని చూపిస్తోంది. ఉత్తరాది ప్రేక్షకుల్లో పెరిగిన ఆదరణ కూడా ఈ మార్పుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు.

మరోవైపు, భారతీయ సినీ చరిత్రలో భారీ వ్యయంతో రూపొందుతున్న రామాయణ చిత్రంలో సీత పాత్రలో సాయి పల్లవి నటిస్తుండటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించిన శ్రీలీల కూడా హిందీ చిత్రరంగ ప్రవేశానికి సిద్ధమవుతోంది. కార్తీక్ ఆర్యన్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రంతో ఆమె బాలీవుడ్లో అడుగుపెట్టనుంది. అలాగే కీర్తి సురేష్ సైతం వరుస ప్రాజెక్టులతో తన మార్కెట్ను విస్తరించుకుంటున్నారు. సౌత్లో వచ్చిన గుర్తింపుతో మళ్లీ హిందీ సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్న భాగ్యశ్రీ బోర్సే వంటి నటీమణులు కూడా కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. భాషా పరిమితులు తగ్గిపోతున్న ఈ సమయంలో భారతీయ సినిమా ఒక్కటిగా మారుతోంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సౌత్ హీరోయిన్ల ప్రభావం రోజురోజుకు పెరుగుతూ ఉండటం పరిశ్రమలో కొత్త ధోరణిగా మారింది.

## మేడం సార్ మేడం అంతే..!

హైదరాబాద్ ఫిబ్రవరి 13 ,మనగళం: తెలుగు చిత్రసీమలో తన అందం, నటనతో గుర్తింపు తెచ్చుకున్న పూజిత పొన్నాడ మొదటిసారి ఊపిరి చిత్రంతో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత ప్రేమమ్ సినిమాలో కాలేజీ విద్యార్థినిగా కనిపించి తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిన్న పాత్రలతోనే మంచి గుర్తింపు సంపాదించిన పూజిత, ఆరంభం నుంచే తన క్యూట్నెస్తో ప్రేక్షకుల మనసు దోచుకుంది. అయితే ఆమెకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చిత్రం రంగస్థలం. ఇందులో ఆది పినిశెట్టి ప్రేమికురాలు పద్మ పాత్రలో కనిపించిన పూజిత, తక్కువ సన్నివేశాలే ఉన్నప్పటికీ తన అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రం తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వచ్చినప్పటికీ, ఆశించిన స్థాయి గుర్తింపు మాత్రం రాలేదనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ వంటి చిత్రాల్లో నటించి తన ప్రయాణాన్ని కొనసాగించింది. ఇటీవల హరిహర వీరమల్లు సినిమాలో ప్రత్యేక గీతంలో మెరిసి మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అలాగే తమిళ చిత్రంలోనూ నటిస్తూ తన పరిధిని విస్తరించుకుంటోంది. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లో కూడా పూజిత చురుకుగా ఉంటోంది. తాజాగా పంచుకున్న చిత్రాలు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. సాంప్రదాయ మరియు ఆధునిక దుస్తుల్లో కనిపిస్తూ తన అందంతో యువతను ఆకట్టుకుంటోంది. అందం, నటన రెండూ ఉన్నప్పటికీ ఇంకా పెద్ద అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ఈ నటి, మంచి కథలు వస్తే తప్పకుండా మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.



## గ్లామర్ అంటే ప్రదర్శన కాదు..



హైదరాబాద్ ఫిబ్రవరి 13 ,మనగళం: మాజీ మిస్ ఇండియా మానస వారణాసి కథానాయికగా తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. దేవక నందన వాసుదేవ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె తొలి ప్రయత్నం ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయినప్పటికీ, తన నటనతో పాటు అందంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. మొదటి సినిమా తర్వాత కథల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న మానస, ఇప్పుడు కొత్త చిత్రంతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఆమె నటించిన కపుల్ ఫ్రెండ్లీ చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, ప్రచార కార్యక్రమాల్లో మానస చురుకుగా పాల్గొంటోంది. ఈ సందర్భంగా ఆమె చెప్పిన వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. ముఖ్యంగా సాదాసీదా చీరకట్టులో కనిపిస్తూ తన సహజ అందంతో అభిమానులను ఆకట్టుకుంటున్న మానస, గ్లామర్పై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది. చిత్రంలోని ప్రేమ సన్నివేశాల గురించి మాట్లాడుతూ, కథ వినిపించిన సమయంలోనే ఇది ప్రేమకథ అని, కొన్ని సన్నివేశాలు ఉంటాయని ముందుగానే చెప్పారని తెలిపింది. మొదట కొంత ఆలోచించినప్పటికీ, చిత్ర బృందం ఎంతో వృత్తిపరంగా వ్యవహరించడంతో తనకు నమ్మకం కలిగిందని పేర్కొంది. దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, సహనటులు అందరూ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించారని చెప్పింది. ఒక మంచి చిత్రాన్ని రూపొందించాలనే లక్ష్యంతో పనిచేసే బృందంలో భాగంగా నటిగా తాను కూడా బాధ్యతగా వ్యవహరించానని మానస వివరించింది. ప్రేమ సన్నివేశాలను అసభ్యంగా కాకుండా అందంగా, భావోద్వేగంతో చూపించే ప్రయత్నం చేశారని తెలిపింది. "గ్లామర్ అంటే ప్రదర్శన కాదు. పాత్రకు అవసరమైన అందం, భావం, వ్యక్తీకరణే నిజమైన గ్లామర్" అని ఆమె స్పష్టం చేసింది. మొదటి సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, కొత్త కథలతో ప్రేక్షకుల ముందుకు రావాలనే ఉత్సాహం తనలో ఉందని మానస తెలిపింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు యువతలో చర్చనీయాంశంగా మారాయి. కొత్త చిత్రంతో మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అల్లు శిరీష్ హల్దీ వేడుక.. తాను మిస్ అయ్యానంటూ బన్నీ భావోద్వేగ సందేశం!

హైదరాబాద్ ఫిబ్రవరి 13 ,మనగళం: మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమ్ముడు, యువ హీరో అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా అల్లు కుటుంబంలో పెళ్లి సంబరాలు ప్రారంభమయ్యాయి. తాజాగా నిర్వహించిన శిరీష్ హల్దీ వేడుక చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చకు దారి తీశాయి.

పసుపు కార్యక్రమం ఎంతో ఆత్మీయంగా, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. అయితే ఈ ప్రత్యేక వేడుకకు అన్న అల్లు అర్జున్ హాజరు కాలేకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రస్తుతం దర్శకుడు అట్లీతో చేస్తున్న చిత్రీకరణ పనుల కారణంగా విదేశాల్లో ఉండటంతో ఆయన ఈ కార్యక్రమానికి దూరంగా ఉండాల్సి వచ్చినట్లు సమాచారం.

ఈ సందర్భంగా అల్లు అర్జున్ సామాజిక మాధ్యమం ద్వారా భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. తమ్ముడి హల్దీ వేడుక ఫోటోను పంచుకుంటూ, "నేను అక్కడ ఉండాల్సిందిడ కానీ ఉండలేకపోయాను" అనే భావాన్ని వ్యక్తం చేశారు. అలాగే శిరీష్ మరియు ఆయన జీవిత భాగస్వామి నయనికాకు హృదయపూర్వక ఆశీస్సులు తెలియజేశారు.

అల్లు అర్జున్ గైర్హాజరు అయినప్పటికీ ఆయన సతీమణి స్నేహారెడ్డి, అన్నా లెజినోవా, ఉపాసన తదితర కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. వేడుక ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

హల్దీ కార్యక్రమానికి హాజరుకాలేకపోయిన అల్లు అర్జున్, త్వరలో జరగబోయే వివాహ వేడుకకు మాత్రం తప్పకుండా హాజరవుతారని కుటుంబ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో అభిమానులు ఆ వేడుక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# చిన్న జట్లకు భారీ దెబ్బ..





కొలంబో ఫిబ్రవరి 13 ,మన గళం: పొట్టి ప్రపంచకప్ లీగ్ దశ మ్యాచ్‌లు ఉత్కంఠ రేపుతున్న వేళ పలు జట్లు కీలక ఆటగాళ్లను కోల్పోతున్నాయి. గాయాలు వెంటాడుతుండటంతో ఒక్కొక్కరు టోర్నీ నుంచి వైదొలుగుతున్నారు. ముఖ్యంగా చిన్న జట్లకు ఇది పెద్ద దెబ్బగా మారింది. జట్టు సమతౌల్యాన్ని కాపాడే అనుభవజ్ఞులైన ఆటగాళ్లు దూరమవడంతో మిగతా మ్యాచ్‌లపై ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఐర్లాండ్ జట్టుకు కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ గాయంతో దూరమవడం పెద్ద షాక్‌గా మారింది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా ఎడమ మోకాలి లిగమెంట్ గాయపడినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. దీంతో అతడు టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. అతడి స్థానంలో సామ్ టాపింగ్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇక ఆస్ట్రేలియాపై సంచలన విజయంతో ఊపుమీదున్న జింబాబ్వేకు కూడా మరో ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ ఆటగాడు బ్రెండన్ టేలర్ గాయంతో మిగతా మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తూ కండరాల నొప్పితో బాధపడిన టేలర్ రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. తరువాత చేసిన పరీక్షల్లో పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే పలు జట్లకు చెందిన ఆటగాళ్లు గాయాల కారణంగా టోర్నీ నుంచి తప్పుకోవడంతో లీగ్ దశ పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. కీలక ఆటగాళ్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లపై బాధ్యతలు పెరగనున్నాయి. దీంతో మిగతా మ్యాచ్‌లలో జట్లు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తిగా మారింది.

# అతడు సక్సెస్ అవ్వలేడు..



కొలంబో ఫిబ్రవరి 13 ,మన గళం: టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో భారత్‌పాకిస్థాన్ మధ్య జరగనున్న హై వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు మాటల యుద్ధం మొదలైంది. భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మపై పాకిస్థాన్ మాజీ పేసర్ మహ్మద్ ఆమీర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అభిషేక్ శర్మ ఆటతీరుపై స్పందించిన ఆమీర్, అతడు ఎక్కువగా బంతిని బలంగా కొట్టేందుకు ప్రయత్నించే ఆటగాడని పేర్కొన్నాడు. సరైన బ్యాటింగ్ పద్ధతి లేదని, ఇలాంటి శైలిలో స్థిరంగా విజయాలు సాధించడం కష్టమని అభిప్రాయపడ్డాడు. ప్రతి ఇన్నింగ్స్‌లో ఒకే విధంగా ఆడేందుకు ప్రయత్నించడం వల్ల విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వ్యాఖ్యానించాడు. బంతి స్వింగ్ అయినా లేదా శరీరానికి దగ్గరగా వేసినా అభిషేక్ ఇబ్బంది పడతాడని కూడా ఆమీర్ పేర్కొన్నాడు. అయితే అతడిని తక్కువగా చూడటం లేదని, సరైన రోజున ప్రత్యర్థి జట్లకు ప్రమాదకరంగా మారగల సామర్థ్యం ఉన్న ఆటగాడని కూడా చెప్పాడు. ఇదిలా ఉండగా, ఇటీవల అనారోగ్య కారణంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు అభిషేక్ దూరమయ్యాడు. పాకిస్థాన్‌తో జరిగే కీలక మ్యాచ్‌కు ముందు అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడా లేదా అన్నది ఆసక్తిగా మారింది. భారత్‌పాకిస్థాన్ పోరుకు ముందు ఈ వ్యాఖ్యలు మరింత ఉత్కంఠను పెంచాయి.

# వరల్డ్ కప్‌లో జింబాబ్వే సంచలన విజయం..



కొలంబో ఫిబ్రవరి 13,మన గళం: టీ20 ప్రపంచకప్‌లో జింబాబ్వే సాధించిన సంచలన విజయంపై భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించారు. బలమైన ఆస్ట్రేలియాను ఓడించడం సాధారణ విషయం కాదని, ఇది జింబాబ్వే జట్టు నుంచి వచ్చిన గొప్ప విజయమని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టుదలతో ఆడిన జింబాబ్వే ఆటగాళ్లను కొనియాడుతూ ఈ గెలుపును "జట్టు సామర్థ్యాన్ని చాటిన విజయం"గా అభివర్ణించారు. టీ20 ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు 23 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. బ్రియాన్ బెన్నెట్ అద్భుతంగా ఆడి అర్ధశతకం సాధించగా, మరుమాని, ర్యాన్ బర్ల్ కీలక పరుగులు జోడించారు.170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ అద్భుత బౌలింగ్‌తో నాలుగు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటింగ్‌ను కుదేలు చేశాడు. బ్రాడ్ ఎవాన్స్ మూడు వికెట్లతో మెరుగైన సహకారం అందించాడు. ఫలితంగా ఆస్ట్రేలియా జట్టు 19.3 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. మాట్ రెన్‌షా ఒంటరి పోరాటం చేస్తూ అర్ధశతకం సాధించినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలమవడంతో ఆస్ట్రేలియాకు ఓటమి తప్పలేదు. జింబాబ్వే ఫీల్డింగ్, బౌలింగ్‌పై భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ప్రశంసలు కురిపించారు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియాపై జింబాబ్వేకు ఇది రెండో విజయం కావడం విశేషం. గతంలో జరిగిన తొలి ప్రపంచకప్‌లోనూ జింబాబ్వే ఆసీస్‌పై విజయం సాధించింది. ఈ విజయంతో టోర్నమెంట్ మరింత ఉత్కంఠభరితంగా మారింది.

# రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్



ముంబై ఫిబ్రవరి 13 ,మన గళం: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు నూతన కెప్టెన్‌గా యువ ఆటగాడు రియాన్ పరాగ్ను నియమించినట్లు క్రీడా వర్గాలు వెల్లడించాయి. గత సీజన్‌లో కొన్ని మ్యాచ్‌లకు నాయకత్వం వహించిన పరాగ్‌కు ఈసారి పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం.గతంలో జట్టును నడిపించిన సంజూ శాంసన్ మరో జట్టుకు వెళ్లడంతో పరాగ్‌కు అవకాశం లభించినట్లు తెలుస్తోంది. యువ ఆటగాడిగా ఐపీఎల్‌లో ఇప్పటికే మంచి అనుభవం సొంతం చేసుకున్న పరాగ్ 84 మ్యాచ్‌లు ఆడి 1566 పరుగులు సాధించాడు. 2024 సీజన్‌లో 573 పరుగులు చేసి అద్భుత ప్రదర్శన కనబరిచాడు. గత సీజన్‌లోనూ వేగవంతమైన బ్యాటింగ్‌తో 393 పరుగులు నమోదు చేశాడు. బౌలింగ్‌లోనూ కీలక వికెట్లు తీసి ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందాడు.ఇప్పటికే 2008లో షేన్ వార్న్ సారథ్యంలో తొలి టైటిల్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్, ఆ తర్వాత మళ్లీ కప్ అందుకోలేకపోయింది. ఈసారి యువ నాయకుడి నేతృత్వంలో రెండో టైటిల్ కోసం జట్టు వేట ప్రారంభించనుంది. పరాగ్ నాయకత్వం జట్టుకు కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తుందనే ఆశాభావం అభిమానుల్లో కనిపిస్తోంది. 24 ఏళ్ల యువ కెప్టెన్ బాధ్యతలను ఎలా నిర్వహిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. సీజన్‌లో రాజస్థాన్ ప్రదర్శనపై అందరి దృష్టి నిలిచింది.


# చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




బెంగళూరు ఫిబ్రవరి 13 ,మన గళం: ఐపీఎల్ పోటీలు సమీపిస్తున్న నేపథ్యంలో క్రికెట్ అభిమానులకు కర్ణాటక ప్రభుత్వం శుభవార్త తెలిపింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. ప్రేక్షకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, టికెట్లు, ప్రేక్షకుల నియంత్రణ, మైదాన ప్రవేశ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విషయంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందిస్తూ, క్రికెట్ అభిమానుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రజా భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైకెల్ డి కున్హా నివేదికలో పేర్కొన్న సూచనలను అమలు చేస్తామని వెల్లడించారు. బాధ్యతాయుతంగా మ్యాచ్‌ల నిర్వహణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్టేడియంలో గరిష్ఠంగా 35 వేల మంది ప్రేక్షకులకే అనుమతి ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇదిలా ఉండగా, గత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో పాటు అనేక మంది గాయపడిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు న్యాయ సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఆ సంఘం నివేదిక ఆధారంగానే ప్రస్తుతం కొత్త మార్గదర్శకాలు అమలు చేయనున్నారు. ఈ నిర్ణయంతో ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించాలనుకున్న అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభానికి ముందు వచ్చిన ఈ నిర్ణయం బెంగళూరు క్రికెట్ అభిమానులకు ఊరట కలిగించింది.

# గతంలో జోక్స్‌తోనే కాలక్షేపం చేసేవాడిని.. ఇప్పుడలా కాదు: ఇషాన్ కిషన్




న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 ,మన గళం: భారత జట్టు స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఇటీవలి కాలంలో అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. దేశవాళీ పోటీల్లో రాణిస్తూ తిరిగి జట్టులో స్థానం సంపాదించిన ఇషాన్, ప్రస్తుతం తన ఆటలో వచ్చిన మార్పులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గతంలో ఎక్కువ సమయం సరదా మాటలతో గడిపేవాడినని, ఇప్పుడు మాత్రం పూర్తిగా ఆటపైనే దృష్టి పెట్టుతున్నానని వెల్లడించాడు. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత జట్టులోకి తిరిగి వచ్చిన ఇషాన్, న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌ల నుంచి మంచి ప్రదర్శనలు చేస్తూ వస్తున్నాడు. తాజాగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 24 బంతుల్లోనే 61 పరుగులు చేసి జట్టుకు వేగవంతమైన ఆరంభం అందించాడు. ఈ ప్రదర్శనతో ప్రపంచ కప్‌లోనూ తన స్థానం బలపరుచుకున్నాడు. ఈ సందర్భంగా ఇషాన్ మాట్లాడుతూ, గతంలో రోజంతా సరదా మాటలతోనే కాలక్షేపం చేసేవాడినని, ఇప్పుడు ఆఅలవాటును తగ్గించి బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌పై ఎక్కువ సమయం కేటాయిస్తున్నానని తెలిపాడు. జట్టుకు ఉపయోగపడే విధంగా తనను తాను మార్చుకున్నానని, క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తున్నానని పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌పాకిస్థాన్ మధ్య కీలక పోరు జరగనుంది. పాకిస్థాన్ బౌలర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్‌పై జరుగుతున్న చర్చల నేపథ్యంలో కూడా ఇషాన్ స్పందించాడు. ప్రత్యర్థి బౌలర్లను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, బంతిని గమనిస్తూ సహజమైన ఆట ఆడడమే లక్ష్యమని చెప్పాడు. మంచి స్కోరు సాధించి జట్టుకు విజయాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపాడు. ప్రస్తుతం ఇషాన్ ప్రదర్శన జట్టుకు బలాన్నిస్తుండగా, కీలక మ్యాచ్‌కు ముందు అతని ఆత్మవిశ్వాసం అభిమానుల్లో ఆశలు పెంచుతోంది.


Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.